శిబిరంలో మాట్లాడుతున్న గోవిందర్‌నాయక్

సీఆర్టీలకు అండగా బీఆర్ఎస్

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవిందర్‌నాయక్

ఏటూరునాగారం, డిసెంబర్ 26 : సీఆర్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలబడి దశల వారీగా వేతనాలు పెంచిందని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం వద్ద సీఆర్టీలు గతనాలుగు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. సమ్మె శిబిరాన్ని గురువారం గోవింద్‌నాయక్ సందర్శించి వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్టీలకు ప్రతి నెలా వేతనం అందించామని, రూ.6వేలు ఉన్న వేతనాన్ని దశల వారీగా పెంచి రూ.29వేలకు చేర్చినట్లు తెలిపారు. అంతేకాకుండా కోవిడ్ సమయంలో కూడా అప్పటి ప్రభుత్వం వేతనాలు ఇచ్చి ఆదుకున్నదని తెలిపారు. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న 9200మంది కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రతినెలా వేతనం చెల్లిస్తున్నారని, మరి సీఆర్టీలు ఏం పాపం చేశారని వారికి ఎందుకు నెలనెలా జీతాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. సీఆర్టీల తరపున మాజీ మంత్రి హరీశ్‌రావు అసెంబ్లీలో ప్రస్తావించారని గుర్తు చేశారు. 20యేళ్లుగా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్టీలను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. మినిమం టైం స్కేలు ఇవ్వాలని, ప్రతినెలా ఒకటవ తేదీన వేతనాలు చెల్లించాలని కోరారు. వెంటనే రెగ్యులర్ చేసే విధంగా చర్యలు తీసుకోకుంటే సీఆర్టీలతో కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వెనుకాడే ప్రసక్తే లేదన్నారు.

ఒంటి కాలుపై నిరసన

సీఆర్టీలు నాలుగు రోజులుగా చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. గురువారం సీఆర్టీలు ఒంటికాలిపై నిల్చుని నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొడెం రవీందర్, జిల్లా అధ్యక్షుడు రామయ్య, కార్యదర్శి రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

గాయపడిన రాంబాబు

కృష్ణ కాలనీ, డిసెంబర్ 26 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్‌లో జాతీయ రహదారిపై గురువారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చెల్పూరులోని జెన్కో క్యాంటీన్‌కు కూరగాయలు రవాణా చేసే హోమ్మీ వాహనం చెల్పూరు వైపునకు వెళ్తున్నది. ఇదే సమయంలో భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని భాస్కర్ గడ్డకు చెందిన చింతల రాంబాబు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం చెల్పూరు వైపునకు వెళ్తుండగా హోమ్మీ వాహనం అదుపుతప్పి ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో హోమ్మీ వాహనం కిందపడిపోవడంతో డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. అదేవిధంగా ద్విచక్ర వాహనదారుడు రాంబాబు కిందపడిపోగా కాళ్లకు తీవ్రమైన గాయాలయ్యాయి. స్థానికులు 108లో రాంబాబును చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని 100పడకల ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి ప్రమాద పరిస్థితిని సమీక్షించారు.

వెబ్ ఆప్షన్ల ద్వారానే బదిలీలు, పదోన్నతులు

- కమిషనర్ మార్గదర్శకాలకు అనుగుణంగా సీఆర్టీల నియామకాలు
- రూ. 1.77కోట్లతో పాఠశాలల మరమ్మతులు
- ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

ఏటూరునాగారం, డిసెంబర్ 26 : ఐటీడీఏలోని గిరిజన సంక్షేమశాఖ విద్యా విభాగంలో ఉపాధ్యాయులకు సంబంధించి అన్ని బదిలీలు, పదోన్నతులు వెబ్ ఆప్షన్ల ద్వారానే జరిగాయని, ప్రస్తుతం ఉన్న ఖాళీల్లో 70శాతం పదోన్నతులు కల్పించడంపై ఉపాధ్యాయులు ఆందోళన చేసిన నేపథ్యంలో తదుపరి చర్యలు తీసుకునేందుకు గిరిజన సంక్షేమశాఖ కమిషనర్‌కు వివరణ కోరుతూ పంపించినట్లు ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా తెలిపారు. వివిధ సంఘాలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో పీవో గురువారం కూలంకుషంగా వివరణ ఇచ్చారు. కాంట్రాక్టు టీచర్ల నియామకాలకు సంబంధించి ప్రధాన కార్యాలయం మార్గదర్శకాలు మాత్రమే పరిగణలోకి తీసుకోనున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు డీడీతోపాటు ఐటీడీఏ ఉద్యోగులంతా ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. పెండింగ్‌లో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ములుగు, భూపాలపల్లి జిల్లాల్లోని ఆశ్రమ పాఠశాలల్లో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని, పెండింగ్‌లో ఉన్న చాలా మంది అభ్యర్థుల ఏజెన్సీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు విద్యార్థుల దుస్తులు కుట్టే చార్జీలను విడుదల చేస్తున్నామని వివరించారు. గిరిజన సంక్షేమశాఖ పరిధిలో నాణ్యమైన విద్యను అందించేందుకు, విద్యార్థుల నమోదును మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. పాఠశాలల్లో ఉన్న సమస్యలు గుర్తించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, రెండు జిల్లాల్లో ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్‌లో అత్యవసర మరమ్మతులు, కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం, విద్యుదీకరణ, సెప్టిక్ ట్యాంకు క్లీనింగ్ తదితర పనుల కోసం రూ.1.77 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. హాస్టల్స్‌లో విద్యార్థులకు చికిత్స అందించేందుకు వైద్య సిబ్బందిని నియమించామన్నారు. ఏమైనా సమస్యలుంటే తమకు తెలుపాలని పీవో పేర్కొన్నారు.

మాట్లాడుతున్న మేకల మహేందర్

రైతులకు చట్టాలపై అవగాహన

ములుగురూరల్, డిసెంబర్ 26 : ములుగు మండలంలోని అబ్బాపురం గ్రామ సమీప పంట పొలాల్లోని రైతులకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా చట్టాలపై అవగాహన కల్పించారు. విత్తనాలు, పురుగు మందులు, సాగు చట్టాలను వివరించారు. అదేవిధంగా కాలంచెల్లిన విత్తనాలు, పురుగు మందులను వినియోగించవద్దని, ఉచిత న్యాయం ఎలా పొందాలో, ఎవరికి ఉచిత న్యాయం వర్తిస్తుందో ఆయన వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్‌కుమార్, డీఎల్ఎస్ఏ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

నక్క తిరుపతి, కొత్త కుమారస్వామి

కృష్ణకాలనీ, డిసెంబర్ 26 : జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా నక్క తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొత్త కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా తోట రమా, మార్త రాజేందర్, కోశాధికారిగా తిరుపతయ్యను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు నక్క తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న టీఎస్ యూటీఎఫ్ సభ్యులకు, రాష్ట్ర కమిటీ నాయకులకు, జిల్లా ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల అధికారిగా మల్లారెడ్డి వ్యవహరించారు.

రానున్న స్థానిక ఎన్నికలే ముదిరాజ్‌ల లక్ష్యం

మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్

మాట్లాడుతున్న పులి దేవేందర్

ములుగురూరల్, డిసెంబర్ 26 : రానున్న స్థానిక సంస్థ ఎన్నికలే ముదిరాజ్‌ల లక్ష్యమని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో మెపా జిల్లా కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలో మొట్టమొదటి మెపా జిల్లా కార్యాలయం ములుగులో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, రానున్న కాలంలో అన్ని జిల్లాల్లో కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సహకరించి ములుగు జిల్లా ముదిరాజ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు అచ్చునూరి కిషన్ మాట్లాడుతూ జిల్లాలోని ముదిరాజ్ సంఘాలను ఐక్యం చేస్తూ మెపాను ముందుకు తీసుకెళ్లి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం రాజు, కార్యదర్శులు దండు చిరంజీవి, సింగరాపు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు, గౌరవ అధ్యక్షుడు బండి రాజు, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు సాధు రఘు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఎర్ల వెంకన్న, మోర రాజయ్య, గండి కుమార్, సాదు రాజు, కలాలి అనిల డ్యాగల సలేందర్, ఉప్పు మొగిలి, నరేశ్, మేకల రమేశ్, మెట్టు సురేశ్, రాజేందర్, తాళ్ల రవీందర్, కుక్కల కౌశిక్, సిద్ధార్థ, సందయ్య, దేవేందర్, రాజన్న, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి

డీఎస్పీ రవీందర్

పీఎస్‌లో సామగ్రిని పరిశీలిస్తున్న డీఎస్పీ రవీందర్

వెంకటాపూర్, డిసెంబర్ 26 : పోలీస్ అధికారులు, సిబ్బంది ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని డీఎస్పీ ఎన్ రవీందర్ సూచించారు. గురువారం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ స్టేషన్‌లోని రికార్డులు, సామగ్రిని, పోలీస్‌స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు, వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాయితీగా విధులు నిర్వర్తించడం చాలా ముఖ్యమన్నారు. గ్రామాలను తరచుగా వీపీవోలు సందర్శించాలన్నారు. ప్రజల ధన, మాన ప్రాణ రక్షణే బాధ్యతగా ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వర్తించాలన్నారు. దరఖాస్తుదారులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై సతీశ్, ఏఎస్సైలు కృష్ణయ్య, వేణుగోపాల్, పోలీసులు పాల్గొన్నారు.

కొయ్యూర్‌లో తనిఖీ చేసిన డీఎస్పీ

మల్హార్ : కొయ్యూర్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ రికార్డులను, స్టేషన్ వెహికల్స్, క్రైమ్ వెహికల్స్, పోలీస్ స్టేషన్ బిల్డింగ్, సిబ్బంది క్వార్టర్లను పరిశీలించారు. గ్రామాల్లో శాంతి భద్రతలు, నేర నియంత్రణ అంశాలపై ఎస్సై నరేశ్‌కు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆయన వెంట కాటారం సీఐ నాగార్జునరావు ఉన్నారు.

కార్మికుల ఆరోగ్య శ్రేయస్సుకు వైద్య శిబిరం

సీఎస్సీ హెల్త్‌కేర్ ఉమ్మడి జిల్లా డివిజనల్ అధికారి ఇల్లందుల రవితేజ

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న రవితేజ

కృష్ణ కాలనీ, డిసెంబర్ 26 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కార్మికుల ఆరోగ్య శ్రేయస్సు కోసమే ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని సీఎస్సీ హెల్త్ కేర్ ఉమ్మడి వరంగల్ జిల్లా డివిజనల్ అధికారి ఇల్లందుల రవితేజ అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వేషాలపల్లిలో భవన నిర్మాణ రంగ కార్మికులకు, లేబర్ కార్డు కలిగిన వారికి జిల్లా కార్మిక శాఖ, సీఎస్సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రవితేజ ముఖ్యఅతిథిగా హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 100 మందికి పైగా కార్మికులకు ఉచిత సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమం లో డాక్టర్ గాయత్రి , కార్మికశాఖ, సీఎస్సీ హెల్త్ కేర్ సిబ్బంది కొండా సాయి, కల్లెపు అఖిల్, పంగ ఆనంద్, ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జీఎస్టీని నిలిపివేయాలని నిరసన

నిరసన తెలుపుతున్న డీవైఎఫ్ఐ నాయకులు

ములుగురూరల్, డిసెంబర్ 26 : నిరుద్యోగులపై పన్నుల భారాన్ని మోపడం తగదని, తక్షణమే ఉద్యోగ నియామకాల దరఖాస్తులపై జీఎస్టీ వసూళ్లను నిలిపివేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీఎస్టీని నిలిపివేయాలని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వడం చేతకాని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక దరఖాస్తుల ఫారాలపై వసూళ్లు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఉద్యోగాల నియామకంలో యువతకు అవకాశం కల్పించడంతోపాటు నిరుద్యోగులకు భృతిని ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కలువాల రవీందర్, నాయకులు చంటి, రాకేశ్, ముషరాఫ్, సాయిప్రవీణ్, భరత్, తిరుపతి పాల్గొన్నారు.

కోతి దాడిలో ఒకరికి గాయాలు

మహదేవపూర్, డిసెంబర్ 26 : కోతి దాడిలో ఓ వ్యక్తికి గాయాలైన ఘటన మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన ఆరెందల శ్రీనివాస్ అనే వడ్రంగి తన ఇంటి ఆవరణలో పని చేస్తుండగా ఒక్కసారిగా కోతుల సమూహం ఇంటి సమీపంలోకి వచ్చాయని, అందులో ఓ కోతి తనపై దాడి చేసి గాయపర్చిందని బాధితుడు తెలిపారు. కోతుల సంఖ్య విపరీతంగా పెరిగి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఉన్నతాధికారులు స్పందించి కోతుల బెదల లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

లక్ష్మణాచార్యులను సన్మానిస్తున్న కౌన్సిలర్ సమ్మయ్య, భక్తాంజనేయ కమిటీ సభ్యులు

ఉత్తమ అర్చక రత్న అవార్డు గ్రహీతకు సన్మానం

కృష్ణ కాలనీ, డిసెంబర్ 26 : దేశ రాజధాని న్యూఢిల్లీలోని నేషనల్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17వ బహుజన జాతీయ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవంలో భోజన జాతీయ అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు పుల్లూరి రామయ్యపల్లికి చెందిన పురోహితుడు శిరసనగండ్ల లక్ష్మణాచార్యులు ఉత్తమ అర్చక రత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం పుల్లూరి రామయ్యపల్లి హనుమాన్ భక్త వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో 10వ వార్డు కౌన్సిలర్ బద్ది సమ్మయ్య ఆధ్వర్యంలో లక్ష్మణాచార్యులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హనుమాన్ భక్త కమిటీ సభ్యులు సమ్మయ్య, దేవేందర్, శశి వర్ధన్, రవీందర్, సంపత్, రమేశ్ పాల్గొన్నారు

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

కాటారం, డిసెంబర్ 26 : బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల యూత్ విభాగం అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షానికి తడిసి ముద్దయిందనీ, వెంటనే మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన పత్తి, మిర్చి పంటలను అంచనా వేసి బాధిత రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

వెంకటాపూర్, డిసెంబర్ 26 : మండలంలోని రామంజాపూర్ శివారులోని ఎరుకల నాంచారమ్మ గుడి ప్రాంతంలో విద్యుదాఘాతానికి గురై గేదె మృతి చెందింది. రామంజాపూర్ గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుర్రాల రమేశ్‌కు చెందిన గేదె గురువారం ఉదయం మేతకు వెళ్లగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందిందన్నారు. సుమారు రూ.90వేల నష్టం వాటిల్లందని, ప్రభుత్వం, అధికారులు రమేశ్‌కు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

జీఎం రాజేశ్వర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న స్టోర్ ఉద్యోగులు

సింగరేణి ఏరియా స్టోర్‌ను తనిఖీ చేసిన జీఎం

కృష్ణ కాలనీ, డిసెంబర్ 26 : సింగరేణి భూపాలపల్లి ఏరియా స్టోర్‌ను సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్‌రెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏరియా స్టోర్‌లోని సమస్యలు, కొనసాగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీఎం రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి సింగరేణి ఏరియా అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే పరిష్కరిస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రవీంద్ర, ఏజీఎం రామకృష్ణారెడ్డి, ఎస్ఈ రాజబాబు పాల్గొన్నారు.

అనాథ వృద్ధుల మధ్య కుమారుడి పుట్టిన రోజు జరుపుకుంటున్న శ్వేత దంపతులు

పుట్టిన రోజున పుణ్యకార్యం

కాటారం, డిసెంబర్ 26 : మండలంలోని దామెరకుంట గ్రామానికి చెందిన తోడె శ్వేత వంశీకృష్ణ దంపతుల కుమారుడు శ్రీతిక్ వేదన్‌రెడ్డి రెండో పుట్టిన రోజున హంగూఆర్భాటాలకు ఖర్చు చేయకుండా అనాథ వృద్ధులకు ఒకరోజు కడుపు నిండా అన్నం పెట్టి ఆకలి తీర్చారు. ఈ మేరకు గురువారం స్థానిక వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి వేడుక జరుపుకున్నారు. తమ కుమారుడి పుట్టిన రోజున వృథా ఖర్చు చేయకుండా అనాథ వృద్ధులకు అన్నం పెట్టడం మర్చిపోలేని అనుభూతి ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో అమృత వర్షిని నిర్వాహకులు శ్యామ్, బండం తిరుపతిరెడ్డి, గోనె అజయ్‌రెడ్డి, బాసాని శ్రీప్రియ, సూరం వర్షిత పాల్గొన్నారు.

రేప్ కేసు నిందుతుడి అరెస్ట్

పలిమెల, డిసెంబర్ 26 : మండలంలోని సర్వాయిపేట గ్రామానికి చెందిన రాజం సమ్మయ్య పై రేప్ కేసు నమోదు చేసి గురువారం అరెస్ట్ చేసినట్లు మహదేవపూర్ సీఐ రామచందర్‌రావు తెలిపారు. సీఐ వివరాల ప్రకారం.. అదే గ్రామానికి చెందిన బాధితురాలు సోమవారం పలిమెల పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్80/2024 కేసు నమోదు చేసి నిందితుడిని తదుపరి చర్యల కోసం భూపాలపల్లి కోర్టులో ప్రవేశపెట్టి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

మహదేవపూర్, డిసెంబర్ 26 : మండల కేంద్రానికి చెందిన విద్యార్థి చెన్నపూరి మహేశ్ తనకు చెందిన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్‌ను గుర్తించి గురువారం మహేశ్‌కు అప్పగించారు. సెల్ ఫోన్‌ను గుర్తించడంలో కృషి చేసిన కానిస్టేబుల్ చంద్రమోహన్‌ను ఎస్సై వవన్‌కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా మహేశ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదకరంగా దశాబ్ది సంపద వనాల గేటు

మహదేవపూర్, డిసెంబర్ 26 : సూరారం గ్రామ శివారులో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దశాబ్ది సంపద వనాల ఆర్చ్ గేటు ప్రమాదకరంగా ఉంది. కిందికి వంగి ఎప్పుడు పడిపోతుందో తెలియకుండా ఉంది. దాని గుండా వ్యవసాయ పనులకు వెళ్తుంటామని, ఎప్పుడు మీదపడుతుందోనని భయమేస్తున్నదని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించి గేటును సరి చేయాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా వంగిన దశాబ్ది సంపద వనాల ఆర్చ్ గేటు

IN THE COURT OF THE HON'BLE REVENUE DIVISIONAL OFFICER /AGENCY COURT AT MULUGU

O.S. NO.G/369 OF 2024

Between:
1) Komaram Leela
2) Komaram Revanth
3) Komaram Bharadvaj
(Plaintiffs No.2 & 3 are rep. by plaintiff No.1 who is their natural mother) ...Plaintiffs

AND

1) The District Collector, Mulugu, Mulugu Dist.
2) The Tahsildar, Mangapet.
3) To Whom So Ever It May Concerned,
...Defendants

PUBLIC NOTICE

It is hereby informed that the above named plaintiffs filed the suit against the defendants for declare them as legal heirs and successors of Late Komaram Jagannadam for submitting necessary papers for sanction all death benefits to the plaintiffs as they are the legal heirs and successors of Late Komaram Jagannadam. The above suit is posted to 27-01-2025 at 10.30 AM for the appearance of defendant No.3 i.e. To Whomso Ever It May Concern before the said Hon'ble Court either in person or through an Advocate to give answer to the claim, failing which the matter will be decide in your absence. Hence, you are summoned to appear before the Honorable Court on the above date and time.

Hence this Public Notice.

//BY ORDER OF THE COURT//
Sd/- **M. VINAY KUMAR**
ADVOCATE-Cell No. 9346623112

బాధితులకు బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 26 : మండలంలో పలు గ్రామాల్లో మృతి చెందిన పలువురి కుటుంబాలను గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు పరామర్శించి రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ బోదాపురం జీపీలో బాడిస ప్రసాద్ గుండెపోటుతో, గట్టుపల్లి మూగ రాజు అనారోగ్యంతో, తానిపర్తి గ్రామానికి చెందిన దుర్గం సోమరాజు పాముకాటుతో ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారి ఇబ్బందులను అడిగి తెలుసున్నారు.ఈ మేరకు మృతి చెందిన మూడు కుటుంబాలకు మొత్తం రూ.25వేలు ఆర్థిక సాయంగా అందించినట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట మైనార్టీ మండల అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, మాజీ సర్పంచులు ఆదిలక్ష్మి, సోడి రాధ, మాజీ ఉపసర్పంచ్ సమ్మక్క, నాయకులు శంకర చంటి, సమ్మయ్య, రాజు, ఆనంద్‌కుమార్, కన్నారావు, శ్యామల రమేశ్, సమ్మయ్య, తాటి నాగేంద్ర పాల్గొన్నారు.

యూఈఈయూ జెన్కో రాష్ట్రప్రధాన కార్యదర్శిగా మల్లయ్య

గణపురం, డిసెంబర్ 26 : మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్‌కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న చిలివేరు మల్లయ్యను టీఎస్ యూఈఈయూ జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కే కిరణ్‌ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే ఈశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేటీపీపీలో వారు అందిస్తున్న సేవలను గుర్తించి కేటీపీపీ నుంచి రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీలో చోటు కల్పించినందుకు రాష్ట్ర కమిటీ నాయకులకు వారను కృతజ్ఞతలు తెలిపారు.

లక్నవరం నీటిలో మేఘాలు, సరస్సులోని నీరు కలిసినట్లుగా కనిపిస్తున్న దృశ్యం

నింగీనీరు ఏకమైనట్లు..

గోవిందరావుపేట మండలంలోని పర్యాటక ప్రాంతమైన లక్నవరం సరస్సు వద్ద గురువారం సాయంత్రం సుందర దృశ్యం ఆవిష్కృతమైంది. ప్రకృతి అందాలతో కనువిందు చేస్తున్న లక్నవరం సరస్సు వద్ద నింగీనీరు ఏకమైనట్లు కనిపించింది. సూర్యాస్తమయ సమయంలో ఈ దృశ్యం సరస్సు నీటిలో ప్రతిబింభంగా కనిపించి పర్యాటకులను కనువిందు చేసింది. – *గోవిందరావుపేట*

ఘనంగా సీపీఐ శత వార్ష